**గౌరవన్యాయమూర్తి శ్రీ కె. లక్ష్మణ్**

**ఐ.ఎ.నెం.1 మరియు**
**2/2019ఇన్/మరియు**
**క్రిమినల్ అప్పీలు నెం.660/2015**

**ఉమ్మడి తీర్పు**

పిటిషనర్లు – అప్పీలుదారులు–నిందితులు 1 మరియు 2 రెండవ ప్రతివాదితో రాజీ పడటానికి వారిని అనుమతించాలని కోరుతూ ఈ ఐ.ఎ.నెం.1/2019 ను దాఖలు చేశారు

2. పిటిషనర్లు – అప్పీలుదారులు – నిందితులు నెం.1 మరియు 2 వ ప్రతివాదితో అన్యాక్రాంత యోగ్యతాపత్ర చట్టం (నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్ ), 1882, సెక్షన్ 138 క్రింద చేయదగిన నేరాన్ని అనుమతించాలని కోరుతూ ఐ .ఎ.2/2019 దాఖలు చేశారు. ఎందుకంటే పిటిషనర్లు మరియు 2వ ప్రతివాది కోర్ట్ వెలుపల ఈ విషయాన్ని రాజీ పడి పరిష్కరించుకున్నారు.

3. 3వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జ్ , హైదరాబాద్, క్రిమినల్ అప్పీలు నెం.430/2012 లో 01-06-2015 న , వారి పై నేరారోపణ మరియు శిక్ష విధింపు నిర్ణయమును ప్రశ్నించుచు , 1973, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ , సెక్షన్ 374(2) క్రింద అప్పీలుదారులు – నిందితులు 1 మరియు 2 లు క్రిమినల్ అప్పీలు నెం .660/2015 దాఖలు చేసిరి.పైన పేర్కొన్న తీర్పు ప్రకారం అప్పీలుదారులు – నిందితులు నెం.1 మరియు

2 ఎన్.ఐ.చట్టం సెక్షన్ 138 క్రింద నేరానికి పాల్పడినట్లు మరియు సదరు నేరానికి సి.ఆర్.పి.సి. సెక్షన్ 255(సి) క్రింద నేరస్తులుగా నిర్ణయించబడినారు తదనుగుణంగా మొదటి నిందితుడు – కంపెనీ కనుక రూ .5,000/– జరిమానా చెల్లించాలని శిక్ష విధించబడినాడు చెల్లించకపోతే 2వ నిందితుడు – మొదటి నిందితుడి డైరెక్టర్ , 2 నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలి.

4. రెండవ నిందితుడు ఆరు నెలల కాలం సాధారణ జైలు శిక్ష అనుభవించాలని మరియు ఆ తీర్పు తేదీ నుండి ఒక నెలలోపల రూ .2,47,458/– నష్టపరిహారం చెల్లించాలని, చెల్లించకపోతే 3 నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పునిచ్చింది .పైన తీర్పుతో బాధితులైన అప్పీలుదారులు–నిందితులు నెం.1 మరియు 2 ప్రస్తుత అప్పీలు దాఖలు చేశారు.

5. పైన పేర్కొన్న అప్పీలు పెండేన్సీ సమయం లో అప్పీలుదారులు – నిందితులు నెం.1 మరియు 2 ఎన్.ఐ.యాక్టు, సెక్షన్ 138 క్రింద రాజీ చేయదగిన నేరానికి రెండవ ప్రతివాది – ఫిర్యాదితో అనుమతిని కోరుతూ ఐ .ఎ.నెం.2/2019 దాఖలు చేయగా , రెండవ ప్రతివాది – ఫిర్యాది తో రాజీ చేసుకోవడానికి అనుమతి కోరుతూ ఐ.ఎ.1/2019 దాఖలు చేశారు.

6. ప్రతివాది నెం.1 కు ప్రాతినిధ్యం వహిస్తున్న విధ్యావంతుడైన అదనపు ప్రభుత్వ న్యాయవాది పిటిషన్లు అనుమతించడానికి ఎటువంటి అభ్యంతరం లేదని నివేదించారు.

7. ప్రస్తుత అప్పీలు పెండింగులో ఉండగా అప్పీలుదారులు , రెండవ ప్రతివాది ఇద్దరూ సమిష్టి ఒప్పందాన్ని కుదుర్చుకున్నారని , ఆ క్రమంలో రాజీ ఒప్పంద పత్రం , తేదీ 24-01-2020 ద్వారా లిఖిత పూర్వకంగా చేయబడిందని అప్పీలుదారులు న్యాయవాది మరియు 2వ ప్రతివాది న్యాయవాది సమర్పించారు.

8. పిటిషనర్లు – అప్పీలుదారులు దాఖలు చేసిన అఫిడవిట్లు – నిందితులు నెం.1 మరియు 2 ఇరు పార్టీలు సంతకాలు చేసిన సమిష్టి ఒప్పంద పత్రము పరిశీలించబడినవి.అప్పీలుదారులు – నిందితులు నెం.1 మరియు 2 18వ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ , హైదరాబాద్ వద్ద సి.సి.నెం.207, 208, 209, 210 మరియు 211/2019 లాకు సంబందించి పూర్తి మరియు తుది పరిష్కారానికి మొత్తంగా 2వ ప్రతివాడికి రూ.20,00,000/– చెల్లించడానికీ ఒప్పుకున్నారు. పైన తెలిపిన మొత్తం రూ.20,00,000/– లలో, 2014 వ సంవత్సరంలో రూ.5,00,000/– చెల్లించబడింది మరియు రూ .5,00,000/– రెండవ ప్రతివాది ఖాతాకు 4-2-2019 న బదిలీ చేయబడింది మరియు మిగతా రూ .10,00,000/– ఈ రోజు డిమాండ్ డ్రాఫ్ట్ నెం .001665, తేదీ.09-01-2020, కర్నాటక బ్యాంక్ , సంజయ్ నగర్, బెంగళూరు ద్వారా రెండవ ప్రతివాదికు చెల్లించబడింది . తదనంతరం అప్పీలుదారులు – నిందితులు నెం.1 మరియు 2, అలాగే రెండవ ప్రతివాది పెద్దలు మరియు శ్రేయోబిలాశుల జోక్యంతో రాజీ పడ్డారని , తదనుగుణంగా అప్పీలేట్ కోర్ట్ విధించిన దోషిత్వ

నిర్ణయము మరియు శిక్షలను రాద్దు చేయాలని క్రిమినల్ అప్పీలును అనుమతించాలని వారు ప్రార్ధించారు. పార్టీలు దాఖలు చేసిన సమిష్టి ఒప్పంద పత్రం రికార్డులో భాగమవుతుంది.

9. శ్రీ ఎన్ . శ్రీధర్-2వ అప్పీలుదారు , 1వ అప్పీలుదారు కంపెనీ డైరెక్టర్ , న్యాయస్థానికీ హాజరైనారు.అతను అతని న్యాయవాది ద్వారా గుర్తించబడ్డాడు . రెండవ ప్రతివాది కంపెనీ వినోద్ కుమార్ గంభీర్ కూడా తన న్యాయవాది శ్రీ జె .వీ.రాధాకృష్ణ మూర్తి తో కోర్టుకు హాజరయ్యారు.కక్షిదారులు వారి గుర్తింపుకు రుజువుగా స్వీయ ధృవీకరించబడిన ఆధార్ కార్డుల నకలు ను సమర్పించారు మరియు వాటిని అసలు వాటితో పరీక్షించారు.

10. మొదటి అప్పీలుదారు కంపెనీకి ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ ఎన్.శ్రీధర్-2వ అప్పీలుదారు మరియు మొదటి అప్పీలుదారు కంపెనీ డైరెక్టర్ శ్రీ వినోద్ కుమార్ మరియు మొదటి అప్పీలుదారు కంపెనీ డైరెక్టర్ శ్రీ వినోద్ కుమార్ గంబీర్ ఇద్దరూ 2వ ప్రతివాది కంపెనీ 24-01-2020 నాటి ఒప్పంద రాజీ పత్రములోని విషయాలను ధృవీకరిస్తూ మరియు తమకు ఒకరిపై ఒకరికి ఎటువంటి ఫిర్యాదులు లేవని ఈ న్యాయస్థానానికి తెలియజేశారు.

11. పైన చెప్పిన నివేదనల దృష్ట్యా ప్రస్తుత అప్పీలులో 2వ ప్రతివాదికి డిమాండ్ డ్రాఫ్ట్ అప్పగించిన దృష్ట్యా ఎన్.ఐ.చట్టం సెక్షన్ 138 కింద పరిష్కరించుకొనుటకు ఈ విషయంలో రాజీ చేసుకోవటానికి ప్రతివాదికి అనుమతి ఇవ్వబడింది.

12. ఆ ప్రకారం ఐ.ఎ.1/2019 ను అనుమతిస్తూ అప్పీలుదారులు మరియు 2వ ప్రతివాదుల మధ్య వివాదం రాజీ చేసుకోవటానికి అనుమతిస్తూ మరియు ఐ .ఎ.1/2020 ని అనుమతిస్తూ పరిష్కరించుకోవడానికి అనుమతించడమైనది.

13. అప్పీలుదారులు – నిందితులు – 1 మరియు 2 లపై విధించిన నేరారోపణ మరియు జైలు శిక్షను రద్దు చేస్తూ అప్పీలు అనుమతించబడింది మరియు క్రిమినల్ అప్పీలు నెం.430/2012, తేదీ 01-06-2012 నాటి తీర్పు ద్వారా హైదరాబాద్ లోని మూడవ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జ్ వద్ద అన్యాక్రాంతపు యోగ్యత చట్టము (ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్) సెక్షన్ 138 కింద నేరానికి శిక్షను రద్దు చేశారు. తదనుగుణంగా, అప్పీలుదారులు – నిందితులు నెం.1 మరియు నెం.2 లపై మోపబడిన అభియోగాల నుండి విముక్తి చేస్తూ నిర్దోషులుగా విడుదల చేయబడ్డారు. అప్పీలుదారులు చెల్లించిన జరిమానా మొత్తం ఏదైనా ఉంటే, వారికి తిరిగి చెల్లించవలేను. అప్పీలుదారుల జామీను బాండ్లు రద్దు చేయబడతాయి. ఇతర పిటిషన్లు ఏవైనా పెండింగ్లో ఉంటే, అవి ముగించబడినవి.

**కె.లక్ష్మణ్, న్యాయమూర్తి**

**జనవరి 24,2020**